ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
బ్యాజువల్ 249 సెం.మీ వరకు సెం.మీ. 1కి 4-00
కంటూర్టు 250 సెం.మీ 12 నెలలకు 3-00
కంపెనీ, బిందరు కోరునోటీసులు " 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ రు. 4-00
ప్యానల్స్: బ్యాజువల్ రు 80/-
కంటూర్టు 120 ప్యానల్స్ - 12 నెలలు రు 25/-
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

ఐ. ఇ. టి.
1991 వరి విత్తనములు
నాణ్యమైనవి అమ్మబడును
కొణిజేటిమల్లయ్య అండ్ కంపెనీ
ఉస్మాన్‌గంజ్. హైదరాబాదు-12
ఫోన్లు: 42249 - 31345
(ARTEX)

112686

సంపుటి : 12 సంచిక 263 * సికిందరాబాద్ 27—6—1972 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో 2350 మందికి రిట్రెంచ్‌మెంట్

నిధులు లేక ఉద్వాసనకు గురయ్యే వారిలో 750 మంది ఇంజనీర్లు

వేరే చోట్ల ఉద్యోగాలు చూపడానికి ప్రభుత్వం యత్నిస్తున్నట్టు కౌన్సిల్‌లో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 26

వర్తమాన సంవత్సరంలో నిధుల కోటాయింపు తగ్గించిన ఫలితంగా నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టులలో వచ్చేనెల ఒకటవ తేదీ నుండి 750మంది ఇంజనీర్లతోసహా సుమారు 2350 మంది ఉద్యోగులను రిట్రెంచ్ చేస్తున్నారు.

600 మంది గుమాస్తాలు. వేయి మంది కూలుగల తరగతి ఉద్యోగులతో సహా రిట్రెంచ్ అయే ఈ మిగులు సిబ్బందికి సంబంధించిన ఈ సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండికి ఆందోళన కారణమైనది

శ్రీ కె రోశయ్య ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మేజర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ పి నర్సారెడ్డి విధాన పరిషత్తులో నేడు వివరంగా చెప్పారు

ఆ రెండు ప్రాజెక్టులలో రిట్రెంచ్ అయే ఆ మిగులు సిబ్బందికి వేరే ఉద్యోగాలు చూపించడానికి గైకొంటున్న చర్యలను మంత్రి వివరించారు

ఆ మిగులు సిబ్బందిని ఉపాధికల్పనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వపరమైన [illegible] కాన్ని ప్రతిపాదనలు చేసినట్లు మంత్రి తెలిపారు కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి వ్రాసిన గత ఏప్రిల్‌లో అక్కడ ఇరిగేషన్ మంత్రితోటి ఆ శాఖ కార్యదర్శితోటి చర్చించారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపల ప్రజలకు నత్యరమే ప్రయోజనం చేకూరేటు చూసే నిమిత్తం ఈ సంవత్సరంలోనూ, వచ్చే సంవత్సరంలోనూ ఆ ప్రాజెక్టుకు ఐదున్నరకోట్ల రూపాయలు అదనంగా లభింపచేయవలసినదనికోరతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వ్రాసినది ఇది ఖరిగినా, నాగార్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించిన నాలుగు డివిజన్లు, ఒక సర్కిల్‌లోనూ కుడికాలువకు సంబంధించిన మూడు డివిజనులోనూ మిగులు సిబ్బందికి ఉద్యోగాలు ఉండగలవు కేంద్రంనుండి సమాధానం కొనం ఎదురుచూస్తున్నామని మంత్రి చెప్పారు

అదికాక ఆ మిగులు సిబ్బందికి ఉద్యోగాల కల్పనకై వివిధ పథకాలను మంజూరు చేయతలచినట్లు మంత్రి చెప్పారు [illegible] కార్యక్రమం వివిధ [illegible] ఉన్నట్లు ఆయన చెప్పారు

నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులలో రిట్రెంచయే ఉద్యోగులను భర్తీ చేయడానికి వీలుగా వందలకొద్దీ ఇంజనీరింగ్ విభాగంలోనూ, వర్క్‌షాప్‌లోనూ రెండు భవనాల విభాగంలోను పరిశ్రమలు వ్యవసాయం, సాంకేతిక విద్యాశాఖలలోనూ జూనియర్ ఇంజనీర్, సూపర్ వైజరు ఓవర్‌సీరు ఉద్యోగాలకు కొత్తగా ఎవరినీ నియమించరాదని ప్రభుత్వం నిషేధించినట్లు ఆయన వివరించారు

ఆ రెండు ప్రాజెక్టులలో అవసరానికి మించి ఉన్న ఆ సిబ్బందిని నియమించుకోవలసినదిగా వివిధ శాఖలకు [illegible] సింగ్ బోర్డు, రవాణా కార్పొరేషన్ అధికారులను కోరినట్లు కూడా ఆయన తెలిపారు

అత్యధిక ప్రాధాన్యమిచ్చి ఆ మిగులు సిబ్బందిని వివిధ శాఖలలో భర్తీచేసే కార్యక్రమాన్ని చూసేనిమిత్తం ఇంజనీర్ ఇన్‌చార్జ్ ఆఫీసులో కొంత మంది గుమాస్తాలతోసహా ఒక సూపరింటెండెంట్‌ను నియమించినట్లు కూడా మంత్రి తెలిపారు.

అవసరాన్ని మించిఉండే అటువంటి ఉద్యోగుల జాబితాలను సిద్ధంగా ఉంచవలసినదని ప్రభుత్వశాఖలలోనూ ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీ వచ్చినా ముందు ఆ జాబితాలలోని వారికే ఉద్యోగాలు చూపవలసినదిగా [illegible] ఉపాధి కల్పనా వ్యవహారాల డైరెక్టరును ప్రభుత్వం

(మిగతా 4వ పేజీలో)

అస్సాం వరదల్లో ఐదున్నర కోట్ల ఆస్తినష్టం

మృతుల సంఖ్య 31

షిల్లాంగ్, జూన్ 26 (యు ఎన్.ఐ.)

అస్సాం వరదలలో మృతుల సంఖ్య 31కి పెరిగింది ఐదున్నర కోట్ల రూపాయలమేరకు ఆస్తినష్టం సంభవించినదని వేలాదిగా పశువులు కొట్టుకుపోయాయని విధానసభలో రెవెన్యూ మంత్రి నేడు వక్కాణించారు.

వరదలిప్పుడు తగ్గుముఖం పట్టాయని ఆయన అన్నారు

ఆఫ్ఘనిస్తాన్‌లో తీవ్ర భూకంపం

కాబూల్, జూన్ 26 (ఎ.పి.)

ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతంలోని బదీలాన్ జిల్లా రాష్ట్రాలలో నిన్న రాత్రి సంభవించిన భూకంపాల ఫలితంగా 9 మంది మరణించారు మరి ఐదుగురుగాయపడ్డారు.

బిహార్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

పాట్నా, జూన్ 26 (పిటిఐ)

శ్రీ కేదార్‌పాండే నాయకత్వానఉన్న బిహార్ కాంగ్రెస్ మంత్రివర్గంపై వచ్చిన అవిశ్వాస తీర్మానం 9గంటలచర్చ తదుపరి విధాన సభలో వీగిపోయింది.

గురజాలమోతెగ్రామంలో పోలీసులను అడ్డగించిన సమూహంపై కాల్పులు

గిరిజన బాలిక మృతి: తీవ్రవాదుల గాలింపు యత్నానికి గ్రామస్తుల ప్రతిఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 26

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకాలోని గురజాలమోతె గ్రామంలో గల శనివారంనాడు జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పులలో పదేళ్ళ గిరిజన బాలిక అక్కడికక్కడే మరణించినదని యిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు అందినవార్త తెలుపుతున్నది

కొందరు తీవ్రవాదులు ఆ గ్రామంలో దాగివున్నారని అనుమానం అందిన ఫలితంగా పోలీసు బృందం ఆ గ్రామానికి తీవ్రవాదుల కోసం ఇళ్ళను సోదా చేయవలసిన పోలీసు బృందాన్ని నుమారు వందమంది గ్రామస్థులు అడ్డగించారు జనం కర్రలు, యితర ఆయుధాలు కలిగివున్నారు తమను నిరోధించవద్దని పోలీసులు హెచ్చరిక చేశారు. అంతలో చుట్టు పక్కల గ్రామాలనుండి మరి రెండు వందలమంది జనం కర్రలు గొడ్డళ్ళతో వచ్చి పోలీసులపై దాడి చేశారు ఆ సంఘటనలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు యిద్దరు కానిస్టేబుళ్ళు ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఆ ఘటనలో పోలీసులు ఒక రౌండు కాల్పులు జరుపగా ఏడు సంవత్సరాల వయస్సుగల గిరిజన బాలిక అక్కడికక్కడే మరణించినదనీ కాల్పులు ఫలితంగా జనసమూహం చెదరిపోయినదని అందిన వార్త తెలుపుతున్నది

శాసనసభ్యుల సమస్యల పరిశీలనకు కమిటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 26

వేతనాలు పెంచడంతోసహా శాసనసభ్యులకు అవసరమైన కొన్ని కల్పనల గురించి పరిశీలించడానికి శ్రీ పి రంగారెడ్డి తాను అధ్యక్షుడుగా నేడు ఒక కమిటిని నియమించారు

ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి విధానసభ సభ్యులు యం. నారాయణరెడ్డి వేములపల్లి శ్రీ కృష్ణ, కె దత్తనరహరి సలాహుద్దీన్ ఓవైసీ కె రంగదాసు చీకటి పరశురామనాయుడు విధాన పరిషత్తు సభ్యులు ముత్తా సర్దార్ జె యజ్ఞనారాయణ శ్రీమతి రాజమణిదేవి సభ్యులుగా ఉన్న ఈ కమిటి తమకు సమావేశాలు ముగిసేలోగా ఈ నివేదిక సమర్పించవచ్చు

విజయవాడలో భారీ వర్షాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ జూన్ 26

గతరాత్రి విజయవాడలో కుండపోతగా వర్షం కురిసింది రాత్రి అంతా వర్షం పడుతుండనే ఉంది.

పట్టణంలోని పల్లపు ప్రాంతాలన్నీ మోకాలిలోతు నీటిలో నిండిపోయాయి అందువల్ల వేల ఉదయంవరకు బజారులు రాకపోకలు నిలిచిపోయాయి

అన్నారావుపేట, అజిత సింగ్ నగర్ బుడా పద్మావతీపురం ప్రాంతాలన్నీ జలమయమై ఉన్నాయి.

"పాక్ యుద్ధ ఖైదీలను బంగ్లాదేశ్ గడ్డపై విచారించడం ఖాయం"

న్యూఢిల్లీ జూన్ 26 (యు ఎన్ ఐ)

సిమ్లా శిఖరాగ్రచర్చలు దగ్గరపడిన కొద్దీ భుట్టో వత్తిడివాదం మితమీరి పోతున్నదని బంగ్లాదేశ్ రేడియో వ్యాఖ్యానించింది భుట్టో చర్చించడం విధాన శ్రీమతి గాంధీకి తలనొప్పిగా తయారుగా వచ్చునని రేడియో వ్యాఖ్యాత అన్నారు

భుట్టో ఏనాడో ఒకనాటికు కట్టుబడి లేడు ప్రజలపక్షానికి అభిప్రాయాలు మార్చుకొంటున్నాడు. వాస్తవ భారత-పాక్ సరిహద్దు అంతర్జాతీయ సరిహద్దుగా ఉండగలదని లోగడ అన్న భుట్టో భారత దేశంలో అంతర్భాగమైన కాశ్మీర్ గురించి మాటమాటికి ప్రస్తావిస్తున్నాడు అవసరమైన కాశ్మీర్ వసూలను తెచ్చి భుట్టో లేని పోని చిక్కులు తెచ్చిపెట్టుకొంటున్నాడని బంగ్లాదేశ్ రేడియో వ్యాఖ్యానించింది

బంగ్లాదేశ్‌లో మారణహోమానికి ముందు తర్వాతి కూడా భుట్టో పాత్ర ఉందని లేదనేంట్ జనరల్ ఎ ఎ కె నియాజీ ఉమ్మడికమాండ్‌కు లొంగిపోలేదని మాయ మాటలు పలికినట్లు బంగ్లాదేశ్ పక్షాన సైనికులను చెరనుండి విడిపించుకోవాలని అవతయ పడుతున్నారని రేడియోలు మండిపడుతున్నారని పాక్ సైనికులను శిక్షించకుండా వదలి పెట్టడమంటే బంగ్లాదేశ్ రేడియో వ్యాఖ్యాత వాపోయారు భుట్టోకు ఇవేమీ తన్నా లేకున్నా శిఖరాగ్ర చర్చలలో అతడు పాల్గొన్నా పాల్గొనకున్నా పాక్ యుద్ధ ఖైదీలను బంగ్లాదేశ్ గడ్డపైన విచారించడం ఖాయమని కూడా అతను స్పష్టం చేశారు

సమితి సభ్యత్వానికై వచ్చే ఆగస్టులో బంగ్లాదేశ్ దరఖాస్తు

ఢాకా జూన్ 26 (పి.టి.ఐ)

ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికై వచ్చే ఆగస్టులో బంగ్లాదేశ్ దరఖాస్తు దాఖలు చేయనున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

యుద్ధఖైదీల సమస్యపై బంగ్లాదేశ్ సమ్మతితోనే పరిష్కారం సాధ్యం

ఉమ్మడి కమాండ్ అభూత కల్పన అన్న భుట్టో వాదనపై పరిశీలకుల విస్మయం

న్యూఢిల్లీ జూన్ 26 (పిటిఐ)

ఉపఖండంలో సుస్థిర శాంతికి దోహదకారి కాగలదని శిఖరాగ్ర చర్చలలో నమ్మకమేర్పడితే పాకిస్తానుతో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు భారత ప్రభుత్వం సుముఖంగా లేదు

భుట్టో శిఖరాగ్ర చర్చలలో ప్రసావనకు రాగల సమస్యలపై సమాలోచనలు సాగించిన కేంద్ర మంత్రిమండల సమావేశంలో ఈ అభిప్రాయం వెల్లడైనది

వివిధ సమస్యలపై సిమ్లా చర్చలలో అవలంబించే వైఖరిని గూర్చి విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ మంత్రి వర్గ సమావేశానికి వివరించారు

పాకిస్తాన్ వైఖరి ఏం దేనినప్పటికీ మన దేశం మాత్రం పాక్ ప్రజలపట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తించి కాముకత్వాన్ని స్థాపన చేయాలని సీనియర్ మంత్రులు తమ అభిప్రాయం వ్యక్తం చేసారు

బంగ్లాదేశ్‌లో మన హైకమిషనర్ శ్రీ పార్థసారథి నేడు ప్రధానిని కలుసుకొన్నారు

చర్చల సమయంలో సమాలోచనలపై సమాలోచనలు ఉండాలని ప్రధాని సీనియర్ మంత్రులను తెలిపారు అమీ రేపు ఉదయం 9-30గంటలకు సిమ్లా చేరుకొంటున్నారు. భారత ప్రతినిధులలో మంత్రులు కూడా లేరు సిమ్లా చేరుకొంటారు శ్రీయుతులు జగ్జీవన్‌రామ్ వై బి చవాన్ పత్రికాగోష్ఠి

(మిగతా 2వ పేజీలో)

ఖచ్చితంగా కాల్పుల విరమణ అమలు

భారత, పాక్ ప్రధాన సేనానుల అంగీకారం

న్యూఢిల్లీ జూన్ 26 (యు ఎన్ ఐ)

రేపు వర్తమానం శిగంటల నుండి కాల్పుల విరమణను ఖచ్చితంగా అమలు జరపాలని భారత పాకిస్తాన్ ప్రధాన సేనానుల మధ్య అంగీకారం కుదిరినట్లు నేడు రావల్పిండిలో ప్రకటన వెలువడింది

భారత ఉపఖండంలోని సమితి పరిశీలక బృందం ప్రధానాధికారి తోడాటు ద్వారా ఈ అంగీకారం కుదిరినట్లు పాక్ రేడియో పేర్కొన్నది

ఈ అంగీకారం ఉద్రిక్తత సడలింపునకు దోహదం చేయగలదని ఆశిస్తున్నట్టు అ ప్రకటన పేర్కొన్నది.

జుధవారం చండీగఢ్‌కు భుట్టో రాక

న్యూఢిల్లీ జూన్ 26 (యు.ఎన్ ఐ)

పాకిస్తాన్ ప్రెసిడెంటు జుల్ 80 నుండతో కూడుకున్న ప్రతినిధి వర్గంతో బుధవారంనాడు మన దేశం వస్తారు ఇక్కడికి రావడానికి ముందు

పాక్ సేనల సంఖ్య తగ్గించేది లేదు

కరాచి, జూన్ 26 యు పి ఐ

బలాబలాలపరంగా పాకిస్తాన్ సాయుధ బలాల సంఖ్యను తగ్గించే ప్రసక్తి ఉండదని భుట్టో నిన్న ఇక్కడ వక్కాణించారు.

సమాలోచనలు జరగనున్న శిఖరాగ్ర చర్చల గురించి మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు

పాకిస్తాన్ ప్రధాన విద్యార్థి బాధ్యత తమపై ఉన్నదనీ, కాబట్టి రక్షణ విషయంలో మాదవు వర్గంలతో దిగజారనని ఆయన అన్నారు

వివాదాలన్నీ పరిష్కారమై, ఇండియా నిజంగా శాంతికోరేవరకూ సాయుధబలాల సంఖ్యను వస్తున్న స్థాయిలోనే ఉంచేట్టు చూస్తామని భుట్టో చెప్పారు

ఆయన రెండు మూడు ప్రాంతీయ అసెంబ్లీల నుండి విధానంలకు సమర్పించ దీంచాలని కేంద్ర అసెంబ్లీ భుట్టోపై విశ్వాసం

(మిగతా 2వ పేజీలో)

ధరలు, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

బడ్జెట్‌పై అసెంబ్లీ చర్చ సందర్భంలో పలువురి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 26

కేంద్ర సహాయంలో సహేతుకమైన బాటా సంపాదించలేకపోయినదని వక్తపక్ష నాయకుడు శ్రీ వి శ్రీకృష్ణ నేడు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు

1972-73వ సంవత్సర బడ్జెట్‌పై విధానసభలో నేడు చర్చ ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా విమర్శించారు

సామాన్య మానవులకు కాకుండా ఏదో కొద్ది మంది కొనుగోలుదారులకూ, గుత్త వ్యాపారులకూ భూస్వాములకు మాత్రమే లాభపడే విధానాలనే నేడికి ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వ ఆలోచనా పద్ధతిలోను విధానాలలోనూ మౌలికమైన మార్పువస్తే తప్ప "నిరుద్యోగ న్యాయం తోకూడిన అభివృద్ధి" సాధించాలనే లక్ష్యం ఈడేరదని ఆయన అన్నారు

నిధులులేవనే పెరట కుంగేవన్. విద్యుచ్ఛక్తి వంటి ప్రధానమైన రంగాలకు ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేటాయింపులో 8కోటి రూపాయలమేర తగ్గించడం సరియైనదికాదని ఆయన అన్నారు

విధానపరిషత్‌నూ, గవర్నర్ వదవినీ రద్దుచేయడం వంటి దర్పంద్వారా ఇతర వ్యయకర్తనం పాటించి ఉండవలసినదని ఆయన అన్నారు

నానాటికి పెరగిపోతున్న ధరలనివియోగించడంలో ప్రభుత్వం పరాజయం పాలయిందని ఆయన అన్నారు ధరల కంట్రోలు గురించి సభలో ఖండితమైన హామీలు ఎన్ని ఇచ్చినా రాష్ట్రంలో లీలీయం రూపాయి స్థరకు అమ్ముతున్నారని ఆయన విమర్శించారు

ధరల నిర్ణయం సంఘ సిఫార్సులను అమలు పరచకపోవడానికి కారణమేమిటని ఆయన ప్రశ్నించారు. భూస్వాములకు, పెద్ద పెద్ద వ్యాపారులకూ లాభదాయకమైన పద్ధతిని అనుసరిస్తూ, ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆయన విమర్శించారు

ధరల పెరుగుదలను అరికట్టకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళన జరుపుతారని శ్రీ కృష్ణ హెచ్చరించారు

పారిశ్రామికాభివృద్ధి

సత్వర పారిశ్రామికాభివృద్ధి ద్వారా మాత్రమే నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదనీ, ప్రభుత్వరంగ పరిశ్రమలను పాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదనీ ఆయన అన్నారు ప్రభుత్వరంగ పరిశ్రమలను రాష్ట్రంలోనే విస్తరించవలసినదనే కోర్కె న్యాయమైనదని కాబట్టి రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను కేంద్రం ఏర్పాటు చేసేటట్టు చూడాలని ఆయన కోరారు

విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై 1964లోనే సభ తీర్మానం ఆమోదించినప్పటికీ, నిర్మాణ కార్యక్రమం మాత్రం నేటికీ ప్రారంభం కాలేదని ఆయన విమర్శించారు

చిన్న తరహా పరిశ్రమలకు సాంకేతిక సహాయాలు, మార్కెటింగ్ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించలేదని ఆయనఅన్నారు వ్యయకరణ చర్యలలో భాగంగా విధాన పరిషత్తులను రద్దుచేయడం, గవర్నర్ వదవులను రద్దు చేయాలని ఆయన కోరారు

రుణాల తిరిగి చెలించేసు అయిదుసంవత్సరాలనినదిగా కేంద్రాన్ని కోరాలని ఆయన సూచించారు బాయిదా వ్యాపారాన్ని అవి వేయాలని ఆయన సూచించారు.

ఆర్థిక వనరులలో అధికభాగం కేంద్రం అధీనంలోనే ఉన్నాయి ఇటు రాష్ట్రానికి విద్య ఆరోగ్యం వీటికి ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలపై అధికంగా వెచ్చించవలసి ఉన్నది కాబట్టి కేటాయింపులలో సహేతుకమైన బాటా జరిపివేయవలసిన అవసరత గురించి పెనాల్టీ కమిషనను గట్టిగా

(మిగతా 2వ పేజీలో)

బెంగాల్ బడ్జెట్ 10 కోట్ల మేరకు అదనపు పన్నులు

కలకత్తా జూన్ 26 (యు ఎన్ ఐ)

10 కోటి రూపాయల మేరకు అదనపు రాబడిని రికార్డు పన్నుల విధింపు ప్రతిపాదనలతో 1972-73 సంవత్సరానికి బెంగాల్ బడ్జెట్‌ను విధానసభలో ఆర్థిక మంత్రి శ్రీ శంకర్ ఘోష్ నేడు ప్రవేశపెట్టారు.

గుజరాత్ బడ్జెట్‌లో మూడున్నరకోట్ల మేరకు కొత్తపన్నులు

గాంధీనగర్ జూన్ 26 (యు ఎన్ ఐ.)

మూడు కోటి నలభై మూడులక్షల మేరకు కొత్తపన్నుల విధింపు ప్రతిపాదనలతో గుజరాత్ ఆర్థిక మంత్రి నేడు విధాన సభలో 1972-73 సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టారు.

ఎల్.ఐ.సి సిబ్బందికి 10 శాతం బోనస్

న్యూఢిల్లీ జూన్ 26 (పిటిఐ)

ఎల్.ఐ.సి సిబ్బందికి 10శాతం బోనస్ చెల్లించే విషయమై ఒప్పందంపై సంతకాలు జరిగినట్టు సిబ్బంది సంఘం ప్రకటించింది దీనివల్ల 4½ వేలమంది ఉద్యోగులకు లాభం చేకూరుతుంది.

లోకు విక్రయ కేంద్రాల స్థాపనకు ఉస్మాన్ వ్యాపార కార్పొరేషన్ నిర్ణయం

కోట్పుల జూన్ 26 (యు ఎస్. ఐ)

గోధుమలు మొక్కజొన్నలు, నూనెలు, ముడిచక్కెర ఆహార దాన్యాలు, పప్పులాంటి ధరలను అదుపులో పెట్టే ఉద్దేశంతో భాగంగా తక్కువ ధాన్యాలు పప్పు దినుసుల లోకు విక్రయాలకై వచ్చే రెండు మూడేళ్ళలో దేశంలో మూడు వందల కేంద్రాలు నెలకొల్పాలని ఆహార కార్పొరేషన్ సంకల్పించినట్టు కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ ఇక్బాల్ సింగ్ నేడు ఇక్కడ చెప్పారు

ఇటువంటి కేంద్రాన్ని ఇక్కడ మొదట పరిశీలనార్థం వచ్చేనెల శ్రీ ఇక్బాల్ సింగ్ పై విషయం వెలడించారు

లోకు విక్రయ కేంద్రాల స్థాపన కార్యక్రమం పూర్తి అయిన తరవాత రెండవ దశలో పెద్ద దుకాణాలను వెతకొల్పదలచినామని ఈ విధంగా మధ్యదళారీలను తొలగించి నేరుగా వినియోగదారులకు సేవ చేయదలచినామని ఆయన అన్నారు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం మొదలు లోకాయి, పెద్దగుడూరు తిరుచనాపల్లి కోయంబతూరు నగరాలలో ఇదివరకే లోకు కేంద్రాలను నెలకొల్పినట్టు ఆయన చెప్పారు

బియ్యంవంటలలోనూ గోధుమల పంటలలోనూ దేశం ఇప్పటికే స్వయం పోషకతను సాధించినదనీ వచ్చే ఏడాది నుండి కొంత బియ్యము గోధుమలు ఎగుమతి చేయదలచినామనీ బంగ్లాదేశ్‌కు బియ్యం ఎగుమతి చేసామనీ ఆయన చెప్పారు.

రాష్ట్రంలో మునిసిపల్ పాఠశాలలనుత్వరలో ప్రభుత్వం చేపట్టే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ జూన్ 26

రాష్ట్రంలో మున్సిపాలిటీల యాజమాన్యంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలల నన్నింటినీ ప్రభుత్వం చేపట్టే విషయం పరిశీలనలో ఉన్నదనిమున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఎమ్ రాజారావు నిన్న ఇక్కడి అన్నారు

మున్సిపాలిటీలుఆర్థికఇబ్బందులకు గురై అవుతూ ఉపాధ్యాయులకుజీతాలు చెల్లించలేకపోతున్నందున ఇదిచర్యకై ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు పై విషయాన్ని గూర్చి స్పందించి ఏమీ అందువల్ల మున్సిపల్ పాఠశాలల నిర్వహణను ప్రభుత్వమే చేపట్టవలసివస్తుందని ఆయన చెప్పారు

నిన్న సాయంత్రం ఇక్కడి జరిగిన మున్సిపాలిటీ చైర్మన్ సమ్మేళనానికి అధ్యక్షత వహించిన ఎంగిగానూ మున్సిపల్ పాఠశాలలనన్నిటికీ ఒకే నిబంధనలు వర్తించేట్టు చేయాలనీ విద్యా ప్రమాణాలను వృద్ధి చేయాలనీ ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు

రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు అందరూ ఒక యాజమాన్యం క్రిందికి తమకొస్తే వారిని అసంతృప్తి రాష్ట్రంలో ఒక చోటు నుండి మరొకచోటికి బదిలీ పర్ చేసేటట్టుగా నియమావళి రూపొందించడం యోచించి తాను దానినుద్దేశించి మంత్రి శ్రీ మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రంలో విద్యా కార్యక్రమం 70 కోటు ఖర్చు అవుతున్నది మున్సిపాలిటీ పాఠశాలలను కూడా [illegible] ద్వారా మరో మూడు కోటు ఖర్చవుతుంది అన్నారాయన

విజయవాడ మున్సిపాలిటీ కమిషనరు శ్రీ ఆర్ వి ఎస్ పాదరావు ఈ సమ్మేళనానికి ప్రారంభోపన్యాసం చేశారు

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జి పూర్ణచంద్రరావు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

పంచాంగం

మంగళవారం, జూన్ 27

శ్వస్తిశ్రీ శాంధ్రమాన పరీధావినామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ పాడ్యమి రాత్రి గం. 1-16 నిం॥ వరకు తదుపరి విదియ పూర్వాషాఢ రాత్రి 1 తెల్లవారుజామున గం. 4-54 నిం॥ వరకు వ్యర్యం మధ్యాహ్నం గం 1-34 నిం॥ నుండి గం॥ 2-16 నిం॥ వరకు

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు స్త్రీకుశలోపన్యాసకు శ్రీకారంగ సంబంధ విషయములకు గృహ వసతి యందు మాత్రములకు వ్యాపార సంబంధ విషయములకు శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు గృహములు భూములు కొనుగోలు చేయుటకు ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు స్త్రీకుశలోపన్యాసకు బహిరంగ సభలకు శుభము.

వ్యాపారరంగం వెందిలంగాముంటు యథాతథముగా నుండును. నూనెలు నూనె గింజలు వ్రతి, జనవరాలు, పొగులు, స్థిరధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, 27 జూన్ 1972

ఫలప్రదమైన విదేశయాత్ర

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల జరిపిన యూరప్ రాజ్యాల యాత్ర విజయవంతమైనదని, ప్రయోజనకరమైనదని చెప్పాలి గత సంవత్సరం ప్రధాని కొన్ని పశ్చిమ రాజ్యాలను సందర్శించి వచ్చారు అయితే అప్పటి పరిస్థితులు వేరు. అప్పటి సమస్యలువేరు బంగ్లాదేశ్ నుండి ప్రతిదినం వేలాదిమంది శరణార్థులు మనదేశానికి తరలివస్తున్న రోజులవి. శరణార్థుల పోషణ సమస్య, బంగ్లాదేశ్ పాకిస్తానీ సేనల కిరాతక కృత్యాలు, వాటిని అరికట్టవలసిన బాధ్యత అనాడు చర్చనీయాంశాలుగా ఉండేవి భారతదేశం ఎటువంటి ఇరకాటపు పరిస్థితిలో ఉన్నదో వివరించి ముస్తాబు తీసుకోబోయే చర్యలకు వారి అమోదాన్ని పొందడం కాకన్నా భారత వైఖరివట్ల వారి సానుభూతిని సంపాదించడానికి అప్పుడు ప్రధాని యత్నించ బోయారు.

ఇప్పుడలాకాదు ఈ పరిస్థితివేరు. ఇప్పుడు ప్రధాని జరిపినది కేవలం సుహృద్భావయాత్ర అని పేర్కొనవచ్చు ఈ దేశాలన్నిటితో భారతదేశానికి స్నేహసంబంధాలు ఉన్నాయి. అయినా కొన్ని విషయాలపై భారత ప్రభుత్వ వైఖరిని గురించి వారికి సరియైన అవగాహన కొరవడటంఅన్నది బొత్తిగాఉందదనిఎలా అనగలం స్వీడన్‌కు భారత సైనికచర్యగురించి అనుమానాలు ఉండేవి. బంగ్లాదేశ్ సమస్య కేవలం క్లిష్ట సమస్యా అనే అవగాహన లేకపోవడమన్నది కూడా ఉండేది.

ప్రధాని శ్రీమతి గాంధీ స్వీడన్ సందర్శించినా ఫలితంగా స్వీడిష్ నాయకుల అనుమానాలు పూర్తిగా నివారణ అయ్యాయి. సమస్య తీవ్రతను, భారత వైఖరిలో సమంజసత్వాన్ని వారు పూర్తిగా అంగీకరించారు. ఇలా అంగీకరించడానికి భారతదేశం ఆక్లిష్ట పరిస్థితి నుండి విజేతగా బయట పడటం ఒక కారణంకాదని అనలేము. దానిని తప్పని కూడా అనలేము విజేతగా ప్రధానికి ఒక విశిష్ట వ్యక్తిత్వము ఆమె మాటకు ప్రత్యేకమైన విలువ లభించాయి. అందువేత భారత ఉపఖండంలోని అంశాలపైనే కాక ప్రపంచ రాజకీయాలపై కూడా ఆమె వ్యాఖ్యలను ప్రత్యేక శ్రద్ధతో గౌరవ భావంతో వినేస్థితి ఏర్పడినది విజేతతో గర్వభావంతో వినేస్థితి ఏర్పడినది కుట్టోతో శిఖరాగ్ర చర్చలకు విజేతనని గర్వభావంతో వెళ్ళడం లేదని ఆమె చేసిన ప్రకటన ఇందుకు మరింత తోడ్పడినది.

చెకోస్లొవాకియా పతుత్వం భారత-పాకిస్తాన్ సమస్యల విషయంలో భారతదేశపు వైఖరిని స్పష్టంగా బలపరచినది. హంగేరీ నాయకులు కూడా భారత వైఖరిని సంపూర్ణంగా బలపరచారు పోరాటాలు, వజ్రరిలిగినప్పుడల్లాకాల్పులవిరమణ ఒప్పందాలుకుదుర్చుకుంటూ భారత దేశం నిస్సహాయంగా ఉండిపోకూడదని, ఉపఖండంలో సుస్థిర శాంతి నెలకొనాలన్న కోరిక సమర్థనీయమైనదని హంగేరీ నాయకులు ప్రకటించారు.

ఇవి రాజకీయ సమస్యల విషయంలో ముఖ్యంగా భారత పాకిస్తాన్ సంబంధాల విషయంలో ప్రధాని పర్యటనవల్ల కలిగిన ప్రయోజనాలు.

ఆర్థిక రంగంలో కూడా ఈ పర్యటనలో ప్రధాని అయా దేశాలతో సంప్రదింపులు జరిపారు. వాణిజ్య ఆర్థిక సహకారాభివృద్ధి గురించి కూడా ఈ దేశాల నాయకులతో ప్రధాని చర్చలు జరిపారు. ఇందుకుగాను అనువైన మార్గాలను శోధించడానికి ఉమ్మడి కమిషన్లను నియమించాలన్న అంగీకారాలు కుదిరాయి.

ఈ దేశాలతో మన వాణిజ్యం ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్నది. పారిశ్రామిక రంగంలో పరస్పర సహకారానికి కూడా వీలు ఉన్నది. స్వీడన్ కొన్ని సాంకేతిక రంగాలలో విశేష నైపుణ్యం కలిగి ఉన్నది గనుక భారతదేశానికి ఎంతైనా తోడ్పడవచ్చు. ఈ అవకాశాలను పరిశీలించడానికి ప్రధాని పర్యటన ఫలితంగా అంగీకారం కుదిరినది

హంగేరీ కూడా ఉమ్మడి కమిషన్ స్థాపనకు అంగీకరించినది సంప్రదింపులను నిర్ణీత వ్యవధితో క్రమబద్ధంగా జరపాలని నిర్ణయించుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో హంగేరీ కూడా మనకు చాలా తోడ్పడటానికి వీలున్నది. విజ్ఞానికి వారినహకారాన్ని మనం త్వరితగతిన వినియోగించుకోనందుకు వారికి కొంత అసంతృప్తి కూడా లేకపోలేదు. ఈ అంశాన్ని హంగేరీ నాయకులు ప్రధాని దృష్టికి తెచ్చారు కూడా. అటువంటి లోపాలు జరగకుండా ఈ ఉమ్మడి కమిషను నివారించగలుగుతాయి

ఇవికాక నిర్దిష్టమైన పథకాలకు ద్రవ్యరూపే సహాయమివ్వడానికి కూడా ఈ పర్యటనలో అంగీకారాలు కుదిరిన విషయం గమనార్హం.

ఇప్పటికీ కలగానే మిగిలిపోయిన 'సోనార్ బంగ్లా' ఆశయం

న్యూఢిల్లీ జూన్ 26 (పి టి ఐ)

పాక్ నుండి విడుదలపొందిన నుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందిన అరువేలలుగడచిపోయాయి 75 దేశాలు గుర్తించడంతో పరిపాలన రాజ్యాలలో బంగ్లాకు విశిష్టమైన స్థానం లభించింది కాని బంగ్లా ప్రజలు కలగన్న "సోనార్ బంగ్లా" మాత్రం కనుచూపుమేరలో ఎక్కడా కానరావడం లేదు

అరువేలల స్వాతంత్ర్యం అనంతరం వలల జీవన సమస్యలు ముందు కొస్తున్నాయి

ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది ఆహార కొరత తీవ్రమై ధరలు ఆకాశాన్నంటుతున్నాయి అయితే ఇదియా తదితర దేశాలు సహాయం అందజేసున్న కారణంగా పెద్ద ఎత్తున వినాశనం సంభవించకపోవచ్చు అనిపిస్తుంది బాక్ మార్కెట్ సామాన్య మానవుడి దయనీయ స్థితిని మరింత దుర్భరం చేసివ్వాయి

ఈ అనిశ్చితిని అరికట్టేందుకు ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ పెద్ద ఎత్తున చర్యలు పారంభించారు ఇవి ఏమాత్రం విజయవంతమవుతాయో కొద్ది కాలం పాటు వేచి చూడాలి

పరిశ్రమలు, పెద్ద వ్యాపార సంస్థలు బంగ్లాదేశ్ నుండి పారిపోయిన పాకిస్తానీయులకు చెందినవి కావడంతో బంగ్లా పతుత్వం వాటిని జాతీయం చేసి కాలి విర్వహణకు పాలనాధికారులను నియమించింది

పాకిస్తానీయులు పారిపోవడంతో ఈ సంస్థలను చక్కదిద్దుచుకోలేక అనుకున్న బంగ్లాదేశ్‌లోని మధ్యవర్గాలవారికి పతుత్వ తర్ఫీదు బాగా అసంతృప్తిని కలిగించింది

పతిబింబం అపారంగా చూడగోన్న షేక్ ముజిబుర్ రహమాన్‌కు వ్యతిరేకించేందుకు వీలులేక వీరు తమ పతాపాన్ని అభివృద్ధి నిరోధకులతోనుంచి పొందు భారత దేశాన్ని నిందించడం ప్రారంభించారు బంగ్లా పతుత్వం గైకొన్న ఆర్థికవిధానాలను ఇందిరాగాంధీయే పోత్సహించారని వీరు ఆరోపించారు

పరిస్థితిని గమనించిన భారతదేశం నేపాల్ తదితర దేశాలనుండి పొందిన అనుభవాలను గుర్తుపెట్టుకుని ధాకాలోతన ప్రభావం ఎక్కువ కన్పించకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది

అమెరికా, రష్యా, బ్రిటన్, జర్మనీ, జపాన్, ముస్లిం దేశాలు బంగ్లాదేశ్‌లో పలుకుబడి సంపాదించడానికి బాగా కృషి చేస్తున్నాయి. పెద్ద ఎత్తున సహాయాలతో ముందుకు వస్తున్నాయి వెనుకటి ఇవి తమ ప్రభావం పెంచుకోవడానికి ఇప్పుడు రంగంలో ప్రవేశించేందుకు సన్నద్ధమవుతున్న మూడవ కన్ను కన్నా సున్నాయి

కరణార్థులను ఆదుకోవడంలో ప్రధాన పాత్ర నిర్వహించినట్లుగానే భారతదేశం వారికి బంగ్లాకు సహాయం కొనసాగించడంలో సమతుల్య పాత్ర నిర్వహిస్తోంది. తమ సమస్యలేమిటో గుర్తించి వాటి పరిష్కారానికి ఏమేం సహాయం కావాలో తెలియజేయవలసిందిగా ఇందిరా బంగ్లాను కోరింది

భారత వ్యతిరేక ధోరణులు బంగ్లాలో చాలా స్వల్పమైన వర్గాలకు మాత్రమే పరిమితమైనవని షేక్ ముజిబ్ అంటున్నారు. భారతతో మైత్రి విషయంలో తనకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని ఆయనతెల్పారు

ఆర్థిక విషయాలను వదలివేసి, బంగ్లా ప్రజలు ముఖ్యంగా పాకిస్తాన్‌లోని బంగ్లా జాతీయుల గురించి ఆందోళన చెందుతున్నారు

ఇకపోతే బంగ్లాదేశ్‌లోని నిహారీముసిలీలు ఇక్కట్ల పాలవుతున్నారని వచ్చిన దేశాల పతికలు రానివరాతలు ముజిబ్‌కు ఆయన అనుచరులకు ఆగ్రహాన్ని తెప్పించాయి నిహారీలు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్న మాట వాస్తవమైనప్పటికీ అయితే వీటిని గురించి రాసున్న విదేశీ విలేకరులు బంగ్లాదేశ్‌లోని అనేక మంది పరిస్థితి అంతకంటె ఎంతో అధ్వాన్నంగా ఉన్నదనే వివరాలు వెల్లడించారని బంగ్లా అధికారులు చెప్పారు

ధాకాలో ప్రజల సామాజిక జీవితం, రాజకీయ నాయకులపట్ల ఉన్న విశ్వాసాలను ప్రతిబింబించే పోటాపోటీలను సమావేశాలలోను ఒకరిని ఒకరు ఏదో ఒకవిధంగా ఏజెంటు అని ఆరోపించుకుంటూంటారు పతుత్వంలో ముజిబ్ అనుచరులలోకూడా ఒకరిని రష్యా ఏజెంటు అని మరొకరిని అమెరికా ఏజెంటు అని ఇంకొకరిని బిటిష్ ఏజెంటు అని ఆరోపించడం జరిగింది ఆయనను సన్నిహిత సలహాదారులలో ఒకరిని కుట్రో ఏజెంటు అని ఆరోపించారు

బుధవారం భుట్టో రాక

(1వ పేజీ తరువాయి)

ఎత్తివేసినా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో జరిపిన శిఖరాగ్ర చర్చలకు తమ పూర్వ మద్దతు వాపసీనూ తీర్మానం ఆమోదించనున్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది

రెండు అసెంబ్లీలలో భుట్టో నాయకత్వంలోగల పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీకి మెజారిటీ ఉంది

శిఖరాగ్రచర్చలలో భుట్టో తమ సమస్యలను తలపెట్టగా ఖలూచిస్తాన్ అనేదాన్ని కూడా తీర్మాన ఆమోదించనున్నట్లు పత్రికా సమాచారం ఇందిరాగాంధీ ఇలా ఖాన్ అబ్దుల్ వలీఖాన్ మొదలగు నాయకులతో సంప్రతించినట్లు తెలిపారు

ఖలూచిస్తాన్, బాయుచిస్తాన్ రాష్ట్రాలలో ఖాన్‌అబ్దుల్ వలీఖాన్ నాయకత్వంలోగల నేషనల్ అవామీపార్టీ ఉమాయతుల్ ఉలేమాయి ఇస్లామ్ మిశ్రమంపతుత్వాలున్నాయి

బాయుచిస్తాన్ గవర్నరు అరీఖాన్ పత్రికాసంపాదకులతో ప్రతినిధి వద్దనే ఉన్నారు

భుట్టో బుధవారం ఇందిరాగాంధీతో ఒక ప్రత్యేక సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకుంటారు

భారత దేశానికి బయలు దేరడానికి ముందు భుట్టో తన దేశ ప్రజల నుద్దేశించి రేడియో ప్రసంగం చేస్తారు

సిమాలా భుట్టోమకాం శ్రీమతిగాంధీతో జరిగే చర్చలలోపై ఆధారపడి ఉంటుందని పాక్ రేడియో ప్రకటించింది

శిఖరాగ్ర చర్చలు పాలుగైదు రోజులు సాగగలవని, అవసరమైతే మరి కొన్ని రోజులు తన భారతదేశ పర్యటన కార్యక్రమాన్ని పొడిగించగలనని నిన్న భుట్టో తరఫున పత్రికా విలేకరులు గోష్ఠిలో అన్నారు

భుట్టో నేడు కరాచీ నుండి లాహోర్ వస్తారు.

భుట్టోతోపాటు వచ్చే ప్రతినిధి వర్గంలో రాజకీయ వ్యవహారాల మంత్రి గులామ్ ముస్తఫా జాటోయి సహాయవిదేశాంగ మంత్రి హయాత్ మొహమ్మద్‌ఖాన్ షెర్పావో జాయువ్ పరిషద్ రాష్ట్ర గవర్నరు అర్బాబ్ సికందర్ ఖాన్ ఖలీల్, పంజాబ్ ముఖ్యమంత్రి మలిక్ మెరాజ్ ఖాలిద్, సింధ్ ముఖ్యమంత్రి సత్తుడు గులామ్ హుసేన్, విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి జుల్ఫికర్ అలీ అహమద్, ప్రెసిడెంట్ ప్రత్యేక సేవాయాధికారి, విదేశాంగశాఖ కార్యదర్శి ఇఫ్తికార్ అలీ ప్రతినిధి వరంలో ఉంటారు

వృత్తికులు, రేడియో, టెలివిజన విలేకరులు సుమారు 29 మంది ఉంటారు

పరిశీలకుల విస్మయం

(1వ పేజీ తరువాయి)

అహమద్ మరుసాడు సిమా దేరుకొంటారు

సర్దార్ స్వరణ్‌సింగ్, శ్రీ డి. పి ధార్, శ్రీ పి. ఎన్. హక్సర్, శ్రీ టి ఎన్. కౌల్ శ్రీ ఎస్. కె, సెనర్జీ ఇంకా ఇతర సీనియర్ అధికారులు మన ప్రతినిధివర్గంలో వున్నారు

ప్రధాని విదేశ పర్యటన ముగించుకొని వచ్చినది మొదలు కేంద్ర మంత్రివర్గ సభ్యులతో తన సంభాషణలతో శిఖరాగ్ర చర్చల వివరాలతో సరుగా గమనిస్తూ వస్తున్నారు

శిఖరాగ్ర చర్చలలో అసలు భారత ప్రధానితో యుద్ధ ఖైదీల వివరాలు చర్చించగలవని భుట్టో పదేపదే ప్రకటనలు చేస్తున్నారు ఈస్థిర శాంతిస్థాపన లక్ష్యం దృష్ట్యా తానే విషయమైనా యుద్ధ ఖైదీల సమస్యతో సహా చర్చించగలనని అయితే నిర్ణయం మటుకు బంగ్లాదేశ్ అంగీకారంతో జరుగవలసిందే నని ప్రధాని శ్రీమతి గాంధీ స్పష్టంచేసారు

పాక్ యుద్ధ ఖైదీలు భారత-బంగ్లాదేశ్ ఉమ్మడి కమాండుకు లొంగిపోయారన్న మాట అభూతకల్పన అంటూ భుట్టో పారంభించిన వాదనపై పరిశీలకులు విస్మయం ప్రకటించారు. భుట్టో చేసే బహిరంగ ప్రకటనల మీద కాకుండా శిఖరాగ్ర చర్చలలో అతను అనుసరించే వైఖరిపై భారత ప్రభుత్వం ఆధారపడగలదని సరాన్ స్వరణ్‌సింగ్ ఇటీవలే ప్రకటించారు

భుట్టో ప్రతినిధివర్గంలో ప్రతిపక్షాల ప్రతినిధులుకూడా ఉన్నారు బాయువ్ పరిషద్ రాష్ట్రం గవర్నరు బలూచిస్తాన్ ముఖ్యమంత్రి భుట్టో వెంట వస్తున్నారు చర్చలలో పాక్ సైన్యం సర్వ సమ్మతంగా వుండాలన్న నేషనల్ అవామీపార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ ఉపనాయకుడు మౌలానా ముఫ్తీ మహమూద్ అభిప్రాయాల నమనరించి భుట్టో ప్రతినిధులనుకూడా వెంటపెట్టుకు వస్తున్నారు

నేడు సిమాలో జరిపిన్న కురసీంది ఉపశిఖరాగ్ర బాగా పడిపోయింది ఇవాళ మధ్యాహ్నం పత్రికలు క్రమ్మి మనకమనగా ఉంది.

వచ్చేనెల 6వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ జూన్ 26, పి టి ఐ

బరదారాంనుండి సిమాలో జరుగబోతున్న భారత పాక్ శిఖరాగ్ర సమావేశం వలితాల గురించి చర్చించే నిమిత్తం కాంగ్రెస్ కార్యవర్గం వచ్చేనెల 6వ తేదీన ఢిల్లీలో సమావేశమౌతున్నది.

గాటిమాలా ఉపాధ్యక్షుని హత్య

గాటిమాలాసిటీ జూన్ 26, ఎ.పి.పి.

గాటిమాలా ఉపాధ్యక్షుడు అలివెరియో కాస్టిలెడా పాలిత్ను నిన్నరాత్రి ఒక హోటలులో ఉండగా ఎవరో హత్యచేసారు ఆగంతకులలో ఆయన భోజనం చేస్తున్నారు హత్యచేసిన ఇద్దరు వ్యక్తులెవరో ఇంకా తెలియలేదు

ఆవామీ కార్యాచరణ సమితి సభలో తీవ్రమైన గలభా

కాశ్మీర్ విలీనాన్ని సవాలు చేసిన తీర్మానం ఫలితం

శ్రీనగర్ జూన్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ అనుకూల అవామీ కార్యాచరణ సమితి రేపు జరిగోతున్న సందర్భంగా నేడిక్కడ ఏర్పాటైన బహిరంగ సభలో అరగంట సేపటికల్లా తీవ్రమైన గందరగోళం చెలరేగి ఏర్పడినది

సంస్థ కార్యవర్గం అంతకుముందు ఆమోదించిన రాజ్యాంగ తీర్మానాన్ని చదివి వినిపించినప్పటికి సభలో చెలరేగిన పుకారులో 12మంది అవామీ కార్యకర్తలు గాయపడారు

భారతదేశంలో కాశ్మీర్ విలీనీకరణ అనేది ఇంకా అపరిష్కృతంగానే ఉండిపోయిన పక్షమన్నేనని, కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయహక్కు ఇవ్వబడిన పైతికత్వ భారత భారత పాకిస్తానులపై ఉన్నదనే అభిప్రాయం పేర్కొన్నది

హరిజన గృహ వసతి నిధులు అగ్నిప్రమాద బాధితుల పునరావాసానికి వినియోగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 26

రాష్ట్రంలో హరిజనులు, పెద్దలు కులాల గృహవసతి పథకాల కింద కేటాయించిన నిధులలో ఇంకా వినియోగించుకోని నిధులన్నిటిని ప్రస్తుతానికి అగ్నిబాధితుల పునరావాసానికి ప్రభుత్వం వినియోగించుతుంది

ఇటీవలి అగ్నిప్రమాదాల నివారణ కృషిని విధాన పరమైన పతులో జరిగినదర్శకత పాటించి నందేమ మంత్రి ఎం వి కృష్ణారావు సమాధానమిస్తూ పై సమాధానాన్ని తెలిపారు

మురికివాడల నిర్మూలన కార్యక్రమాన్ని ఐదు లక్షలు లేక అంతకు మించి జనాభా ఉండే పట్టణాలలో మాత్రమే చేపట్టనున్నదని ఈ పరిమితిని రెండు లక్షల జనాభా కు తగ్గించవలసినదిగా రాష్ట్ర పతుత్వం కేంద్ర పతుత్వాన్ని కోరనున్నదని కృష్ణారావు తెలిపారు

మురికివాడల నిర్మూలన కై రాష్ట్రంలో 10 సం.డి 15 సంవత్సరాల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మంత్రి తెలియజేశారు

శాసన సభలోపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు, అగ్నిప్రమాదకేంద్రాలకు ఆదునిక సాధన సామగ్రిని సరఫరా చేయాలని అన్ని జిల్లాలకు కేంద్రాలలోను అగ్నిప్రమాదకేంద్రాలను ఏర్పరచాలని కోరారు

ఈ అగ్నిప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినవే కాని కావాలని ఎవరూ ఈర్ష్యగులు పెట్టలేదని అగ్నిప్రమాదాలను నివారించలేదని మంత్రి స్వయం చేశారు

అగ్నిప్రమాదకర్యవస్థకు కావలసినసాధన సామగ్రిని గురించి ప్రతిపాదనలను అందచేయవలసినదిగా అగ్నిప్రమాదకర డైరెక్టరును తాము కోరామని ప్రస్తుత అగ్నిప్రమాదక యంత్రపాకుగ్రి 20 సంవత్సరాల నాటదని పంచ్రిమండలి వెంకట వేంకట కృష్ణారావు తెలిపారు

చర్చలో శ్రీయుతులు బి యజ్ఞనారాయణ, కె కోదేశ్వరరావు, పి వి. రంగారెడ్డి, కె నాగయ్య, పి రాజగోపాల్, వెంకయ్య, జి జానయ్య, కె సూర్యప్రకాశరావు భావయ్యలొదరి డి ఎస్ రెడ్డి, ఎం గిరిధరరావు ఎ తోనప్ ఎ.కోటయ్య వి కృష్ణమోహనరావు పాల్గొన్నారు

బడ్జెట్ పై చర్చలో పలువురి విమర్శ

(1వ పేజీ తరువాయి)

కోరాలనికూడా ఆయన కోరారు.

పరిశ్రమల సంప్రదింపుల వేదికగా 'నిరంతర ధికార వర్గ వ్యవస్థ' అని పరిశ్రమల కేటాయింపులలో రాష్ట్రపతి జరిపిన పక్షపాతమైన జాబితాకోసం రాష్ట్రంగట్టగా కోరాలని ఆయన అన్నారు

'తీవ్రతరమవుతున్న అవినీతి'

ప్రతిపక్షపత్రికలలోనూ అవినీతి తీవ్రమవుతున్నదని, కిరాణాకొట్లు, మంత్రులు ఉన్నతాధికారులు, వేతన దరాన్ని పెంచుకుంటూ వచ్చారని శ్రీ కృష్ణ విమర్శించారు

రైతులకు సబ్సిడీ క్రింద వ్యవసాయాలకు 50 లక్షల రూపాయల నుండారు చెయ్యడం వల్ల ఎవరు లాభపడ్డారో తెలుసుకోవడానికి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేసారు.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు మొదలైన వాటి నిర్మాణ కార్యక్రమాలకు అప్పచెప్పిన 25 లక్షల రూపాయలలో మా 11 లక్షల రూపాయలు దుర్వినియోగమైనాయని ఆయన ఆరోపించారు. గోదావరి బరాజ్ నిర్మాణానికి కేటాయించిన డబ్బులో కనీసం కోటి లక్షల రూపాయల మేరకు జేసారు. దీనిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతున్నది. నవలికసీ ప్రాజెక్టు పూర్తికావడానికి 44 లక్షల మేర నిధి వసున్నది. ఈ విషయాలన్నిటిపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని శ్రీ కృష్ణ కోరారు

వంశధార ప్రాజెక్టు

1961వ సంవత్సరంలో పునాది వేసిన వంశధార ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమంపై ఇంతవరకూ రెండు కోట్ల రూపాయలు మాత్రమే పెట్టిందంటని శ్రీ పి. శ్రీరామమూర్తి (ఇండి) అన్నారు శ్రీకాకుళం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించారు ఆ జిల్లా అభివృద్ధికి ఒక బోర్డు ఏర్పాటు చేసి పథకాలను చేపట్టాలని ఆయన నూచించారు

చిన్న రైతుల సహాయ పథకం కింద శ్రీకాకుళం జిల్లాలోని మూడు తాలూకాలనే పథకానికి చేర్చారని శ్రీ రామమూర్తి చెప్పారు

ప్రభుత్వంపై మిర్చి పలుకుబడి

నిరుద్యోగం దరల పెరుగుదల మొదలైన సమస్యలు తీవ్రత ఉద్రేకాలలో పర్యవసించకపోవడం విచారకరమని శ్రీ పి నిరాసిరావు (మిత్ర) అన్నారు.

"మిర్చి యాజమానులు పలుకుబడిలో ఉన్నారు" ప్రభుత్వానికి జీతాలపెంపు సమస్యల దరల పెరుగుదల అరికట్టడానికి ఉద్దేశ్యం పెద్దగా లేనట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు

కనీసం తుమ్మలంలో ఒకరికైనా ఉద్యోగం కల్పించాలనే పథకం విశాఖపట్టణంలో విఫలమైనదని. దబ్బులేక పలుకుబడిలో ఉన్నవారికి సాధారణంగా ఉద్యోగాలు దొరకుతున్నాయని ఆయన చెప్పారు

విశాఖపట్టణంజిల్లాలో ఏడు ఉద్యోగ సమస్యతీవ్రతకుదూసే అనేక ఆందోళనలు ఆ పథకం కాంగ్రెస్ ఎన్నికల వ్యూహంలో భాగంగా తనకు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

కనీసమైన సమస్యల పరిష్కారంలో కేంద్ర జోక్యంకోసం చూడకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

బడ్జెట్‌లో చూపిన లోటును సరిపోనిస్తూ ఇంకా కొంత మొత్తం పన్నులు వేసినా ఆశ్చర్యం పడనక్కరలేదని ఆయన హెచ్చరించారు

చక్కెర పరిశ్రమ జాతీయకరణకు విజ్ఞప్తి

చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని శ్రీ ఎమ్. తుడిసీదాసు (కాం) కోరారు ఆ జాతీయకరణవల్ల ప్రభుత్వానికే కాక రైతులకు కూడా లబ్ధి చేకూరగలదని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు

వంశధార ప్రాజెక్టుకు నిధి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తపరిస్తూ ఆయన బడ్జెట్ ప్రతిపాదనలను బలపరిచారు

ఇంతవరకూ జాతీయ పరిశ్రమగా చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని శ్రీ యస్. సత్యేశ్వరరావు కోరారు

నిరుద్యోగసమస్య తీవ్రతరం దరల పెరుగుదల అనేవి సమస్యలపట్ల రాష్ట్రంలోని వివిధ పాంతాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అవసరమని శ్రీ బి బసప్ప (ఇండి) అన్నారు.

ఫైనాన్షియల్ కార్పొరేషన్ నుండి 275 పారిశ్రామిక సంస్థలకు 4 కోట్ల సహాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ గత ఆర్థిక సంవత్సరంలో 275పారిశ్రామిక సంస్థలకు 4కోట రూపాయల మేరకు పెగా ఆర్థికసహాయం మంజూరు చేసింది

కార్పొరేషన్ 16వ వార్షిక సమావేశం సందర్భంగా చైర్మన్‌తన పసంగపాఠంలో ఈ విషయం వెల్లడించారు ఈ ప్రసంగ పాఠాన్ని నేడు పత్రికలకు విడుదల చేసారు

కార్పొరేషన్ చైర్మన్ సమావేశానికి హాజరు కానందువల్ల బోర్డు చైర్మన్ శ్రీ కె ఎల్ ఎన్. ప్రసాద్ సమావేశానికి అధ్యక్షత వహించారు

పైన పేర్కొన్న మొత్తంలో 8 11 82 000 రూపాయలను కొత్తగా పారంభించిన 24సంస్థలకు ఇచ్చారని 89 74 000 రూపాయలు 25సంస్థల విస్తరణ కోసం ఇచ్చారని చైర్మన్ తెలియజేశారు

వ్యాపారం నడపడానికి అవసరమయ్యే పెట్టుబడితోనూ ఈ సంస్థల ఏర్పాటుకు అయ్యే మొత్తం వ్యయం 11,65 96,000 రూపాయలుఅని. వీటిలో జరిగే వ్యాపారం మొత్తం 33,11 00 000 రూపాయలు అని చైర్మన్ వివరించారు వీటిలో మొత్తం 6,400 మందికి ఉపాధి లభిస్తుంది

నవత్సరాంతానికి కొత్త 67 పథకాల సహాయంకోసం వచ్చిన 74 దరఖాస్తులు పరిశీలనలో ఉండిపోయాయి. అయితే ఏ ప్రిల్ నుండి మూడునెలలలోను 78 సంస్థలకు 1 42 72 000 మేరకు సహాయం మంజూరు చేసారు.

గత ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ పద్దిద్వారా 89 21,000 రూపాయలు లభించింది కార్పొరేషన్‌కు లభించిన మొత్తం ఆదాయం 1 02,48 500 ఉన్నది

సమ్మెలు సమ్మగలర్భంలోని తెలిపిన అనంతరం కార్పొరేషన్‌కు లభించిన నికరాదాయం 6 36 100 ఉన్నది.

తుంగభద్ర ఎగువకాల్వల మరమ్మతుకు తక్షణ చర్యలకై విజ్ఞప్తి

అనంతపురం, జూన్ 26

తుంగభద్ర ఎగువ కాల్వల మరమ్మతుకు, వెంటనే తక్షణచర్యలు గైకొనాలని శింగనమల నందర్శించినప్పుడు వంబాయతీనమితి విజ్ఞప్తి చేసింది.

విధానసభ అంచనాల కమిటి అనంతపురంజిలా పర్యటన సందర్భంలో శింగనమల నందర్శించినప్పుడు వంబాయతీనమితి వారి నమర్పించిన వినతిపత్రంలో పైవిధంగా విజ్ఞప్తి చేసారు

ఎనిమిదవ డిస్ట్రిబ్యూటరీ కింద గార్లదిన్న, తిమ్మంపేట జంబులదిన్నె అక్కలేరు మదిలేపల్లి గ్రామములు ఉన్నవి. వెనుకటివారి వ్యవసాయ క్షేత్రము కూడా ఈకాలువ కిందనేఉన్నది మొత్తము నిటి పారుదల భూమి బాలాగు వేల ఎకరములు వరకు ఉన్నది ఈ కాలువ ప్రతి సంవత్సరము రెండు మూడు సార్లు అయిన తెగిపోవును కాలువ తవ్వకము గూడా సరిగా లేదు అందు వలన ఈ కాలువ కింద వంటకు ప్రతి సంవత్సరము విపరీతమైన నష్టములు జరుగుచున్నవి ఈ నష్టమును యిరిగేషన్ అధికారులు గుర్తించినట్లు లేదు తెగిపోవు ప్రాంతాలు తెలిసి గూడా వెనుకటివారికి సరియైన రిపేరులు చేయకుండా నిర్లక్ష్యము చేస్తున్నది

6వ నంబరు యిలారు డిస్ట్రిబ్యూటరీలో నీటిపారుదల కింద 10 690 ఎకరములు ఉన్నది. ఈ డిస్ట్రిబ్యూటరీలో 6వ కాలువ 6 మైళ్ళ పొడవు వున్నది ఈ కాలువకు ఒక వైపున తరిభూమిగాను మరి యొక వైపు తడిభూమిగాను లోకలైజేషన్ చేసి వారు కాలువ కడవట తరిభూమి వున్నది ఈ కడవటికి నీరుపోదు ఈ విషయం తెలిసిన అధికారులు పేరేకాలువల క్రవ్వించడముగాని లేక యీ కాలువకే సరియైన మరమ్మతుచేసి నీరు పారునట్లు చేయుట చెప్పారు గాని జరుగలేదు

ఇదే డిస్ట్రిబ్యూటరీ కింద కటుకడపట "బందార్లపల్లి"వద్ద జరిభూమిగా లోకలైజేషన్ చేసినారు అచ్చట కనీసం వత్తిడి మునకు ఒకసారికూడా నీరుపోదు యీ దృష్టాంతం వలన రైతులకు అనుకూలముగా భూములను ఎంతవరకు లోకలైజేషన్ చేసినారో మీరే అర్థము చేసుకొనవచ్చును నిదన వాడ, రాచేపల్లి ఆనందరావుపేట నాయనవారిపల్లి బందారపల్లి గ్రామాలకు నీరు సక్రమముగాపారదు ఈ గ్రామాలకు పెన్నవున్న తూములన్నీ మూసివేసినను నీళ్ళు పోవుట మాత్రము దుర్భరము ఇందుకు ప్రధానమైన కారణము కాలువ లెవెల్ సరిగా లేకపోవడము కొండవక్కపోవుచున్న కాలువలో వున్నరాళ్ళను గుండను తీసివేయకపోవడము వివిధ సరిచేసినవన్న ఎయత్నమే జరుగలేదు రైతులు, లేకరు కాలువ అధికారులకు ఎన్నిసార్లు మనవి చేసుకొన్నను లాభమైన ఏర్పాటు జరుగుటతప్ప శాశ్వతమైన పని జరుగుట లేదు.

సీటోకూటమిలో కొనసాగాలని బ్రిటన్ సంకల్పం

సిడ్నీ (ఆస్ట్రేలియా) జూన్ 26 (ఎపి)

సీటో కూటమిలో సభ్యత్వ దేశంగా కొనసాగాలని బ్రిటన్ సంకల్పించినట్లు బ్రిటన్ విదేశాంగమంత్రి హ్యూమ్ విన్న ఇక్కడ చెప్పారు

ఇతనుండి వేరవేరి చేరుతూ ఇక్కడ జరిగిన సందర్భంలో ఆయన పైవిధంగా అన్నారు

కౌన్సిల్ ఎన్నికల పర్యవేక్షణకు కమిషన్ ప్రతినిధికోసం విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 26 (పిటిఐ, యుఎన్ఐ)

అసెంబ్లీ నియోజకవర్గం నుండి రాష్ట్ర విధానపరిషత్తుకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలను, వోటర్ల లెక్కింపును పర్యవేక్షించేందుకు ఎన్నికల కమిషన్ తన ప్రతినిధిని పంపాలని మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖ నేడు కోరింది

ఈ ఎన్నికలు ఈనెల 29న జరుగుతాయి

వోట్ల లెక్కింపు పూర్తిగానే బ్యాలెట్ పత్రాలను ఎన్నికల కమిషన్ ప్రతినిధి సీలువేసి తీసుకుపోయి రిట్లలో ఎన్నికల కమిషన్ రక్షణలో ఉంచాలని పార్టీ రాష్ట్ర శాఖ సూచించింది

ఈ ఎన్నికలు న్యాయమైన రీతిలో జరుగుతాయా? అనే అంశంపై తమకు తీవ్రమైన సందేహాలు ఏర్పడినాయని మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ విధాన సభలో మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి త్రికృష్ణ ఎన్నికల ప్రధానాధికారికి పంపిన ఒక లేఖ గాలో పేర్కొన్నారు

"రాజ్యసభ ఎన్నికలలో ఎవరు ఎవరికి వోటు చేసేదీ తమకు తెలుసనిందని అధికార పక్షంలో ఉన్నత స్థానాలలో ఉన్నవారు అంటున్నారని" వారు అందులో గాలో వివరించారు

"దీనివల్ల శాసనసభ్యులలో భీతిఏర్పడుతుందని, పరిషత్తు ఎన్నికలలో రహస్యానికి భద్రత లేకుండా పోతుందనే భావం వారికి కలుగుతుందని అందువల్ల ఇటువంటివి జరగకుండా నివారించాలని" వారు ఎన్నికల ప్రధానాధికారిని అభ్యర్థించారు

ఇందిర-భుట్టో చర్చలపట్ల స్వతంత్ర పార్టీ హర్షం

మద్రాస్ జూన్ 26 (పిటిఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాకిస్తాన్ అధ్యక్షులు భుట్టోమధ్య జరుగనున్న శిఖరాగ్ర చర్చలను స్వతంత్ర పార్టీ కేంద్ర కమిటి నేడు ఆహ్వానించినది

కేంద్ర కమిటి నేడు ఆమోదించిన ఒక తీర్మానంలో ఉభయదేశాలమధ్య నాలుగవ మారు యుద్ధం రాకుండా ఒక అంగీకారానికి రావలసిన అవసరతత కలదని భారత పాక్ వాయకులు అంగీకరించాలని ఆహ్వానించినది. భారత ఉపఖండంలో అగ్రరాజ్యాలు జోక్యం చేసుకొనే అవకాశాన్ని ఇవ్వకుండా మనసీమ మీద శాంతి పాదనకు కృషి చేయాలని స్వతంత్రపార్టీ కోరినది

పార్టీ అధ్యక్షులు పీలుమోడి ఈ తీర్మానంపై వివరంగానూ శిఖరాగ్ర చర్చలు విర్చిన్న మైన ఫలితాలను పొందాలని కోరారు. పార్టీ మాజీ అధ్యక్షులు హెచ్.ఎం పటేల్ ఈ తీర్మానాన్ని బలపరచారు. శ్రీమతి లోల్లోప్రభు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పాకిస్తాన్నుండి తగు గ్యారెంటీలను పొందనిదే యుద్ధఖైదీలను అప్పగించరాదని వక్తలు కోరారు భారతదేశం వత్తాన శిఖరాగ్ర చర్చలలో ప్రధాని పాల్గొనటాన్ని కేంద్రకమిటి ఆహ్వానించినది

ఈ కమిటి ఒరిస్సాలో అధికారాన్ని స్వాధీనం చేసుకొనడానికి కాంగ్రెసేతర పక్షాలు స్వతంత్రాలను కుండించినది

దేశంలో ఎన్నికలజరిపే విధానాన్ని కూడా పూర్తిగా మార్చాలని స్వతంత్రపార్టీ కేంద్ర కమిటి నేడు కోరింది ప్రస్తుత ఎన్నికల విధానంలోని లోపాలను ఒక తీర్మానంలో పేర్కొంటూ నిజాయితీ పరులైన వీరవారు ఈ ఎన్నికలలో గెలిచే అవకాశంలేదని పేర్కొన్నది.

భూసంస్కరణలకు మద్దతుగా యువజన సమాఖ్య ఉద్యమం

హైదరాబాద్, జూన్ 26 (ఎ ఎస్ ఎస్)

శీఘ్రస్థాయిలో రాష్ట్రంలో జరుగనున్న భూసంస్కరణలకు మద్దతుగా ఉద్యమాన్ని నిర్వహించాలని రాష్ట్ర యువజన సమాఖ్య కార్యవర్గం నిర్ణయించింది

ఈనెల 20 21 తేదీలలో విజయవాడలో జరిగిన ఈ కార్యవర్గ సమావేశానికి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నలూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె వేణావరెడ్డి అఖిలభారత యువజనసమాఖ్య నిర్ణయాలపై ఒక వివేదికను సమర్పిస్తూ భవిష్యత్ కార్యక్రమాన్ని సూచించారు

వేములవాడలో 'చుట్టుముట్టండి' నాటక ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జూన్ 26

కేంద్ర సంగీత నాటక అకాడమీవారు గత బుధవారంనాడు వేములవాడలో "చుట్టుముట్టండి" అనే నాటకం ప్రదర్శించారు

కుటుంబ నియంత్రణాసమస్యతగూర్చి లోతైన ప్రాత్మక నాటకం పెక్కుమందిని ఆకర్షించింది

జానపదుల మాటలో పాటలో సంగీతం

జడ్చర్ల సభలో వక్తల వివరణ

జడ్చర్ల, జూన్ 26

జడ్చర్ల ఇక్కడ చైతన్య కళాపరిషత్ ద్వితీయ వార్షికోత్సవాలు జరిగినవి సభకు డాక్టర్ పాటిబండ మాధవశర్మ అధ్యక్షత వహించగా శ్రీ దాశరథి రంగాచార్యులు సభను పారంభించారు చివరి పరిషత్తు నంబాలు శ్రీ యెద్దనపూడి రామమోహన్ చైతన్య కళాపరిషత్ కార్యక్రమాలను తెలియజేసారు

శ్రీ దాశరథి రంగాచార్యులు పారంభోపన్యాసంలో మనము సభలు జరుపుకొని జాతి సత్యాన్ని ఆంగ్లేయులు అధిపత్యాన్ని దూరం చేసుకున్నప్పుడు కవి మనమింకా బానిసభావాలతో బానిస బతుకులతోనే కాలం గడుపుతున్నామని, గామాదులకు ఎవరో పెట్టిన తురకపేరును ఇంగ్లీషు పేరును ఇంకా మార్చుకోలేని అహీనులమని అన్నారు. జాతీయతను హైందవతత్వమును అవగాహన చేసుకొని జీర్ణించుకున్నవాడే సమాజం చైతన్య కళాపరిషత్తువంటి సంస్థల ద్వారా చైతన్యవంతం కాగలదని ఆయన ఉద్బోధించారు

తర్వాత జానపద సంగీతాన్ని గూర్చి శ్రీమతి పిఎజమూరి సీతాదేవి మాట్లాడుతూ జానపద సంగీతమంటూ ప్రత్యేకంగా ఉండదని పనిచేయడానికి పతిమాటా పాటా అంతా సంగీతమే నని ఆ సంగీతంతో పేసా సాహిత్యం కూడ వెలి విరిసిందనీ అన్నారు

జానపద సంగీతం అన్నప్పుడు సంగీతం పతిదీ రాగతాళాలయబద్ధమే అంటూ జానపద గేయాలందలి సంగీతాన్ని పాడుతూ పోదాహరణ వివరించగలిగిన శ్రోతలను శ్రీమతి సీతాదేవి జానపద సంగీత పాఠాలు పదిచికలలో తెలియచేసారు

జానపద సాహిత్యాన్నిగూర్చి శ్రీ యెలందరమోహన్ పసంగిస్తూ శిష్ట సాహిత్యంలో దొరకని కొన్ని బాలాలు దర్శిత కొన్ని చారిత్రక విశేషాలు పాంతీయగాథలు, అడుగడుగున సామాజిక విమర్శ, జీవితాలలోని అంతరంగా విష్కరణ అంతేయూ జానపద సాహిత్యంలో దర్శించవచ్చునని అన్నారు

అ తరాత శ్రీ ముకురాల రామారెడ్డి కవిత్వమంటేమిటి ఎది కవితమో ఎది కాదో నిర్వచనిస్తూ వివరిస్తూ నాటినుంచి నేటి వరకున్న కవులలో మచు లన వారి కవిత్వాలను వినిపించారు కవిత్వానికి వేమన కవిత్వమే మహాకవిత్వమనీ అన్నారు

మరి పలుకులువలుకతూ డాక్టరు పాటిబండ మాధవశర్మ కూడా కవిత్వాన్ని గూర్చి నలయిన దృక్పథాన్ని ఆవిష్కరించారు రచయితలు తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలనీ, సమాజాభివృద్ధితోపాటు అట్టడుగువారివి హెచ్చరించారు

రెండవరోజున "సమాజంలోచదయితల బాధ్యతలు" అను అంశంపై చర్చాగోష్ఠి శ్రీ గుండూరు హనుమచ్ఛర్మ అధ్యక్షతన జరిగింది ఇప్పటి పరిస్థితులలో సమాజాన్ని చక్కగా నడిపించగలిగేవారు రచయితలేనని శిలిపిన్యాసాలలో తమపైగల ఇతర బాధ్యతలను గుర్తించి రచయిత లంతా సమర్థించవలెనని శ్రీ పొరూరి గోపాలరావు శ్రీ పాలుట విశ్వనాథం, శ్రీ బెక్కం జానకి కోరారు

"ఆధునిక సాహిత్య విశ్వం" గురించి శ్రీ కవిలబాయి లింగమూర్తి మాట్లాడారు శ్రీ గుండూరు హనుమచ్ఛర్మ అధ్యక్షతన జరిగిన కవిసమ్మేళనంలో పాలమూరు మండలం నలుమూలలనుంచి వచ్చిన కవులు శ్రీ కవిలబాయి లింగమూర్తి శ్రీ పొరూరు గోపాలరావు శ్రీ పాలుట విశ్వనాథం శ్రీ బెక్కం జానకి శ్రీ భాస్కరాచార్య మొదలగువారు పాల్గొన్నారు

నేపాల్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం చర్చకు రానిస్థితి

కాట్మాండు, జూన్ 26 యు ఎన్ ఐ)

నేపాల్ ప్రధాని కీర్తినిధి బిస్టాపై అవిశ్వాస తీర్మానం మొన్న జాతీయ వంబాయతీలో చర్చకు రాలేదు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికిగాని లేక బలపరచడానికిగాని ఏ ఒక్కరూ ముందుకు రాలేదు

జాతీయ వంబాయతీ అధ్యక్షులు జనాగేంద్ర ప్రసాద్ రిజాల్ వత్తిత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించినట్లుగానే భావిస్తున్నామని వక్కటించారు

కీర్తినిధి బిస్టా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తెస్తానని ఇంతకు క్రితం వదే వదే రత్న ప్రసాద్ భారల్ వక్కటించారు ఈ తీర్మానంపై రహస్య ఓటింగ్‌ను కోరుతామని అన్నారు

రత్న ప్రసాద్ భారల్ జాతీయ వంబాయతీలో ఈనెల 16న ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని ఇప్పటి మాజీ ముఖ్యమంత్రులు సూర్యబహదూర్ థాపా డాక్టర్ కె ఐ సింగ్ బలపరచారు 27 మంది జాతీయ అసెంబ్లీ సభ్యులు దానిపై సంతకాలు చేశారు

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, జూన్ 26

నగరంలోని రోడ్డుసంస్థ కార్మికులకు యాజమాన్యానికి మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం లేబర్ కోర్టు పరిశీలనకు సమర్పించారు.

డెట్ ఉతికే బిళ్ల డెటర్జెంట్ శక్తితో నిండినది



డెట్ డెటర్జెంట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 50% ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా ఉతుకుతుంది
—మంచి నీళ్లు లేక ఉప్పు నీళ్లతో

Slogan MPHAMS/(3)

కొత్తగా ప్రారంభించిన
అశోక
విన్నీ టెక్స్‌టైల్స్ షోరూము
బషీర్‌బాగ్, లేడీహైదరీకిత్ ఎదుట హైదరాబాద్
కలుసుకోండి
మీకు స్కూళ్ళకు కాలేజీ పిల్లలకు కావలసిన వస్త్రాలు కొత్త డిజైనులోవచ్చాయి
* స్కూలు యూనిఫారమ్స్ * సూటింగ్ * షర్టింగ్స్
* కేసిమెంట్స్ * పాప్లిన్స్ * టీరెలు * డ్రెస్‌మెటీరియల్స్

NEW
STANDARD
SANGAM



* 1 బ్యాండ్ సెట్, మీడియంవేవ్ 25 మీటర్ బ్యాండ్ స్ప్రెడ్
* పివ్‌పాయింట్ ట్యూనింగుతో నృపకిలాల కనిపించే డయల్ స్కేలు
* 6 ట్రాన్సిస్టర్లు * 4 ట్రాన్సిస్టర్ పెల్సులతో పని చేస్తుంది. * ధరరు 120/-

JAISONS 2178

STANDARD

ఆమోదిత డీలర్లు :

* కాశీదాస్ రేడియోలు సుల్తాన్‌బజార్ హైదరాబాద్
* చిమల్లి రేడియోలు ఆదిక్‌రోడ్, హైదరాబాద్
* కాశీదాస్ ఎ. పురోహిత్ రాష్ట్రపతిరోడ్-సికింద్రాబాద్
* ఎమ్. వి. శ్రీదయ్య అండ్ కంపెనీ వజాశంరోడ్, గవర్నర్ పేట విజయవాడ-2
* మోడరన్ రేడియోస్టోర్స్, అరంతల్ పేట మెయిన్‌రోడ్-గుంటూరు-2
* రేడియో హోమ్ 26-15-18 మెయిన్‌రోడ్ విశాఖపట్నం-1
* ఎంపైర్‌స్టోర్స్ 26-8-27ఎ మెయిన్‌రోడ్ విశాఖపట్నం-1
* పి మల్లయ్య రేడియోహౌస్ స్టేషన్‌రోడ్, వరంగల్
* గులాబ్ రేడియోహౌస్ స్టేషన్‌రోడ్ వరంగల్
* నియో రేడియో అండ్ ఎలక్ట్రికల్‌మార్ట్ మెయిన్‌రోడ్-విజయనగరం-2
* లాత్ రేడియో అండ్ ఎపయన్సెస్ కుమార్‌గలి విశాఖపట్నం
* వేవనల్ రేడియో ఎలక్ట్రానిక్స్ టవర్‌హౌస్-కరీంనగర్
* శ్రీ గణేశ్ ఎలక్ట్రానిక్ 2-6-96/4 మార్కెట్‌రోడ్ సుభాష్‌నగర్

"నేను మేటి రకం విత్తనాలతోపాటు అధిక దిగుబడినిచ్చే గ్రోమోర్ ఎరువులను వాడి, సరికొత్త పద్ధతిలో వ్యవసాయం ప్రారంభించాను. ఆ నాటి నుండి నా పైర్లన్నిటికీ పూర్తి పోషణ లభ్యమై నేను ఎక్కువ దిగుబడి, అధిక లాభాలు పొందాను.
ఎక్కువగా పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు మీకు ఖర్చు పెట్టిన డబ్బుకు తగిన ప్రతిఫలం యిస్తాయి. ఎందుకనంటే :
* వాటిలో నత్రజని పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది.
* వాటిలో వున్న భాస్వరాంశం నీటిలో పూర్తిగా కరుగుతుంది.
* అవి గుళ్ళు గుళ్ళుగా వుండటం వల్ల ఎరువు చేయడం తేలిక.
నేడు అభివృద్ధిలోకి వచ్చినప్రతి రైతు గ్రోమోర్ వాడిన రైతే!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

GROMOR 28:28:0

చేనుకు చేవ, రైతుకు కొండంత
గ్రోమోర్
coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలోనున్న ప్యారీ వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.

AIYARS-CP. 372-TL/AP

సిరిసిల్లలో మహిళలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్స

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జూన్, 26

ఈనెల 8వ తేదీన నుండి సిరిసిల్ల పట్టణంలో ప్రారంభించిన స్త్రీల సామూహిక శస్త్ర చికిత్సల శిబిరంలో పారంభించిన 18 రోజులలోనే 105 అపరేషన్లు పూర్తయినవి

